సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
మంగళవారం 30, జనవరి 2024 పేజీలు - 8

# పంచాయితీలకు..... ప్రత్యేక అధికారులు

### ఫిబ్రవరి 1 నుంచి ముగియనున్న సర్పంచ్‌ల పాలన

### రెండవ తేదీ నుంచి స్పెషల్ ఆఫీసర్ల చేతుల్లోకి

### మేజర్ పంచాయితీలకు జిల్లా స్థాయి అధికారులు

### చిన్న జీపీలకు మండల స్థాయి అధికారులు

### పార్లమెంట్ ఎన్నికల తర్వాతే సర్పంచ్ ఎన్నికలు జరిగే అవకాశం




**ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో**

గ్రామ పంచాయితీల ఐదేళ్ల పదవీ కాలం మరో రెండు రోజుల్లో ముగియనుంది. ఫిబ్రవరి 1వ తేదీతో పంచాయితీల పాలక వర్గాల పదవీకాలం ముగుస్తుంది. రెండవ తేదీనుంచి ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభం అవుతుందిన గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఆఫీసర్లను ప్రత్యేక అధికారులు గా నియ మించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాధనలు పంపించారు. దీనిపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తిగా మారింది. ప్రత్యేక అధికారుల పాలనకు సంబంధించి ఒకటి రెండు రోజుల్లో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసే అవకాశం ఉంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 1740 గ్రామ పంచాయితీలు ఉన్నాయి. ఈ నేపధ్యంలో గ్రామ పంచాయితీల్లో ప్రత్యేక అధికారులను నియమించాలన్న ప్రభుత్వం తమ పదవి కాలం పొడిగించాలని సర్పంచ్‌లు పెట్టుకున్న మోరను ప్రభుత్వం ఆలకించలేదు. పార్లమెంట్ ఎన్నికల తర్వాతే ఎన్నికలు జరిపే అవకాశం ఉంది. ప్రత్యేక అధికారుల కోసం జాబితా సిద్దం చేయాలని కలెక్టర్లను ఆదేశించగా వారు నివేదికను ప్రభుత్వానికి పంపినట్లు సమాచారం. తెలంగాణలో వచ్చే నెల ఒకటవ తేదీన సర్పంచ్‌ల పదవీకాలం ముగియ నుంది. అయితే ఇప్పటికి గ్రామ పంచాయితీల ఎన్నికలపై ఎటువంటి స్పష్టత రాలేదు. మరోవైపు సర్పంచ్ ఎన్నికల నిర్వహణ ఇప్పట్లో సాధ్యం కాదని పంచాయితీ రాజ్ శాఖా మంత్రి సీతక్క పేర్కొన్నట్లు తెలుస్తుంది. దీంతో ప్రత్యేక అధికారుల పాలనలోకి పంచాయితీలు వెళ్లనున్నాయి. ఇందుకు సంబంధించి ప్రభు త్వం అధికారుల జాబితాలను రూపొందిస్తున్న ట్లు సమాచారం. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 1740 గ్రామ పంచాయితీలు ఉండగా 15,076 వార్డులు ఉన్నట్లు తెలుస్తుంది. ఇందులో నల్లగొండ జిల్లాలో 844 గ్రామ పంచాయితీలు. సూర్యాపేట జిల్లాలో 475, యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామా పంచాయితీలు ఉన్నాయి. అదే విధంగా జీపీలకు అవసరమైప మేరకు నియామకాలు జరగాలన్న ప్రభుత్వ సూచన మేరకు నిర్ణయిత నమూనాలో కలెక్టర్లు జాబితాలను రూపొందిచినట్లు సమాచారం. ప్రతి అధికారి హోదా ఏ గ్రామానికి ప్రత్యేక అధికారిగా ఉంటారో మొబైల్ నెంబర్ వారు నిర్వహించే శాఖ తదితర సమాచారాన్ని క్రోడీకరించి వారిని వెంటనే విధుల్లోకి చేరాలని కలెక్టర్లు ఉత్తర్వులు జారీ చేయనున్నారు. వచ్చే నెల ఒకటిన సర్పంచ్ ల పదవీకాలం ముగుస్తున్నందున అంతకంటె ముందే ప్రత్యేక అధికారులు గ్రామాలను సందర్శించి రికార్డులను స్వాధీనం చేసుకోవాలని, ఆయా పంచాయితీలపై అవగాహన పెంచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించనుంది. మేజర్ గ్రామ పంచాయితీలకు జిల్లా స్థాయి అధికారులను, చిన్న పంచాయితీలకు మండల స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించనున్నారు. షెడ్యూల్ ప్రకారం జనవరిలో గ్రామ పంచాయితీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా డిసెంబర్ లో కొత్త ప్రభుత్వం కొలువు దీరడంతో ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదని ప్రత్యేక అధికారుల పాలన తేవాలని నిర్ణయించింది. వాస్తవానికి చివరి వారంలో నోటిఫికేషన్ జారీ చేసి సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా ప్రారంభించలేకపోయింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నేపధ్యంలో గ్రామ పంచాయితీ ఎన్నికల రిజర్వేషన్లు మారుతాయా? పదవీకాలం పొడిగిస్తారా అనే సందిగ్ధత ఉండగా తాజా నిర్ణయంతో సందిగ్దతకు తెరపడింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయితీలకు పోటీ చేయాలనుకుంటున్న ఆశావాహులు ఎదురుచూస్తుండగా ప్రభుత్వ ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయకపోవడంతో నిరుత్సాహానికి గురవుతున్నారు. ప్రభుత్వం ఎక్కువ కాలం ప్రత్యేక అధికారులతో పాలన నిర్వహించ కుండా జీపీ ఎన్నికలకు త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయాలని పలువురు ఆశావాహులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఛలో ఢిల్లీ....

## ఫిబ్రవరి 5, 6న పార్లమెంట్ ముట్టడి

నల్లగొండ జిల్లా అర్బన్ మేజర్‌న్యూస్ ః పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రాజకీయాల్లో రిజర్వేషన్ కల్పించాలని ఫిబ్రవరి 5,6 తేదీల్లో ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహించి, పార్లమెంట్ ను ముట్టడిస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి తెలిపారు. సోమవారం నల్లగొండ పట్టణంలోని జ్యోతి రావు పూలే విగ్రహం వద్ద ఛలో ఢిల్లీ కరపత్రాన్ని ఆవిష్కరించి ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూపార్లమెంట్ లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్ట సభలో బీసీలకు 50 శాతం రాజకీయంలో రిజర్వేన్‌లను కల్పించాలని పోరాటం చేస్తామన్నారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జనగణనలో కులగణన ని ఏర్పాటే చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ కల్పించాలని కోరారు. ఫిబ్రవరి 5,6 తేదీలలో నిర్వహించే ఛలో ఢిల్లీ కార్క్రమమానికి బీసీలంతా పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కరపత్ర ఆవిష్కరణ కార్క్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరు నారాయణ యాదవ్, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మునాస ప్రసన్న కుమార్, నాగుల వేణు, బీసీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు సింగం లక్ష్మి, ప్రధాన కార్యదర్శి మామిడి పద్మ, జి. వేంకటేశ్వర్లు, బి.శ్రీనివాస్, బక్కతట్ల వెంకన్న, ఖమ్మంపాటి దుర్గు, దుడుకు తిరుపతయ్య, పగిళ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఆధార్ సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు వినతి

చండూర్, మేజర్‌న్యూస్ః మండల పరిధిలో మరో పర్మినెంట్ ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని సోమవారం రోజున ప్రజావాణి లో బొమ్మరగోని కిరణ్ ఫిషర్ అడ్వకేట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఒకటే ఆధార్ సెంటర్ వర్క్ చేయడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఆధార్ లలో మార్పులు చేర్పులు చేయాలన్నా రోజులు వేచి చూడాల్సందే అని అన్నారు. పెద్ద మండలానికి ఒకటే ఆధార్ ఉండటం వలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కాబట్టి వెంటనే మరో సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఆయన వెంట రఘుమరెడ్డి, రాజు, మారుతి, శివ తదితరులు ఉన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరం పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి





**నల్లగొండ జిల్లా బ్యూరో**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, అదనపు కలెక్టర్(రెవెన్యూ) జె. శ్రీనివాస్‌తో కలిసి ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లకు అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల (గ్రాడ్యుయేట్స్) నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో అర్హులైన పట్టభద్రులు ఓటర్‌గా నమోదు చేసుకోవాలి వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల(గ్రాడ్యుయేట్స్) నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నిలలో అన్ని ప్రభుత్వ శాఖల్లో అధికారులు, ఉద్యోగులు అర్హులైన పట్టభద్రులు ఓటర్ గా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టభద్రుల ఉప ఎన్నికలో నియోజకవర్గ పరిధిలోని అర్హులైన ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు అందరినీ ఓటర్‌గా నయోదు చేసుకునేలా అవగాహన కలిగించాలని కోరారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదుకు క్వాలిఫయింగ్ తేదీ:01.11.2023, అనగా ఈ క్వాలిఫయింగ్ తేదీకి మూడు సంవత్సరాల ముందు అనగా 01.11.2020 నాటికి డిగ్రీ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. గతంలో గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓటరుగా నమోదై ఓటు హక్కు వినియోగించుకున్నప్పటికీ ఇప్పుడు ఆ ఓటరు జాబితా చెల్లదని, అర్హత కలిగిన (గ్యాడ్యుయేషన్ కలిగి ఉండి నియోజకవర్గంలో సాధారణ నివాసియైన) ప్రతి ఒక్కరూ తాజాగా ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సిందేనని కలెక్టర్ తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా దరఖాస్తుకు 6.02.2024 ఆఖరు తేదీ అని తెలిపారు. ఫారం-18 దరఖాస్తులో గడువు తేదీలోగా గ్రాడ్యుయేట్, ఎపిక్ కార్డుసంబంధిత ధృవీకరణ పత్రాలతో సహా మీ ఓటు హక్కు ఉన్న ఆర్.డి.ఓ లేదా మండల తహసిల్దార్ కు సమర్పించాలని లేదా ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తు చేసుకోవచని తెలిపారు. ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకోదలచినవారు. ceotelangana.nic.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## సూర్య కథనానికి స్పందించిన మిషన్ భగీరథ మండల యంత్రాంగం

వివరాలు 8లో

సూర్య



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన గట్టు



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండల కేంద్రంలోని పెండెం నరేందర్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా గట్టు నిఖిల్ ఫౌండేషన్ చైర్మన్, తుర్కపల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వి నిఖిల్ సోమవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వారి పిల్లల చదువు విషయంలో ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించిన ఎలుగాల అరవింద్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఇటీవల మరణించిన కసబోయిన సత్తయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించారు. అనారోగ్యానికి గురైన ఆకుల జగతయ్యను పరామిర్శించి, ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాదాపురం ఉపసర్పంచ్ సీతరాజు, బోయిని బిక్షపతి, టిఆర్ఎస్ పార్టీ యూత్ పుల్లెల లక్ష్మణ్, కసరబోయిన పరమేష్ యాదవ్, ఆకుల బాలరాజు, జహంగీర్, రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

# జంతర్ మంతర్ వద్ద ధర్నాను విజయవంతం చేయాలి

– పల్లగొర్ల



భువనగిరిటౌన్ మేజర్‌న్యూస్: బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య ఆద్వర్యంలో వచ్చే నెల 5,6 తేదిలలో ఢిల్లోలోని పార్లమెంట్ భవనం జంతర్ మంతర్ వద్ద నిర్వహించ తలపేట్టిన చలో ఢీల్లి కార్యక్రమమును విజయవంతం చేయాలని బీసీ విద్యర్ధి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ పిలుపునిచ్చారు.ఈ సందర్బంగా యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలో కర్ర పత్రంను విడుదలచేసారు.ఆనంతరం మాటలాడుతు చట్టసభలలో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని,అలాగుననే ఎస్సీ,ఎస్టీల,బీసీలకు జనాబా ప్రాతిపధికన రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.కేంద్రంలో బీసీ కుల గణను చేయాలని కోరారు.దేశంలో ఖాళీగా ఉన్న 16లక్షల ఉద్యోగాలను భర్తిచేయాలని,ప్రభుత్వ శాఖలలో ప్రైవేటికరణను నిషేదించాలని డిమాండ్ చేసారు.బడ్జెట్‌లో రూ॥5లక్షల కోట్లు కేటాయించాలని కోరారు.ప్రభుత్వ ఉద్యోగాలలో బీసీలకు 6శాతం కూడ అమలు కావడంలేదని వాపోయారు.అందుకు ఢీల్లిలో ధర్నా కార్యక్రమమును చేపట్టడడం జరిగినదని తెల్పారు.పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టక పోతే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దింపె వరకు పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య, స్టూడెంట్ లీడర్స్ బద్దం శ్రీకాంత్‌రెడ్డి, వట్టెం మధు,పబ్బల ఎలిషా,స్వాతి, రాజేశ్వరి, మమత, సాయి తదితరులు పాల్గోన్నారు.

# మృతులకు సంతాపం

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ మండలం నందిపాడు గ్రామానికి చెందిన మహేష్ కుటుంబం విజయవాడ దైవదర్శనానికి వెళ్లి వస్తుండగా మిర్యాలగూడ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగి ఐదుగురు మరణించడం, ఒకరికి తీవ్ర గాయాలు కావడంతో విషమంగా ఉన్నది. మృతులకు సంతాపం, వారి కుటుంబ సభ్యులకు తీవ్ర ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి తెలిపారు. మృతుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# వాకిటి మల్లయ్య మృతి బాధాకరం

## కంకణాల వెంకట్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన వాకిటి మల్లయ్య మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం మల్లయ్య మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట అనంతుల మల్లేష్, మాజీ సర్పంచ్ ఏ.వెంకటయ్య, కూన వెంకటయ్య, వాకిటి శ్రీశైలం, వాకిటి జంగయ్య తదితరులున్నారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, బొమ్మగాని ధర్మ బిక్షం గౌడ్

# విగ్రహ ఆవిష్కరణ కొరకు భూమి పూజ





కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని చిన్నఆడిశర్లపల్లి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, బొమ్మగాని ధర్మభిక్షం గౌడ్ విగ్రఆవిష్కరణ కొరకు చిన్న అడిశర్లపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో సోమవారం భూమిపూజ జరిపి శంకుస్థాపన చేసినారు. అనంతరం పలువురు పెద్దలు మాట్లాడుతూ జమీందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా సర్ధార్ సర్వాయి పాపన్న చేసిన పోరాటాన్ని త్యాగాలను స్మరించుకుంటూ వారు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ గీతా సంఘాల సమన్వయ కమిటీ జిల్లా చైర్మన్ డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎంపీపీ దూదిపాల రేఖ, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, కడారి అంజయ్య యాదవ్, మేకల శ్రీనివాస్ యాదవ్, ఎస్సై వీరబాబు, చిన్న ఆడిసర్లపల్లి సర్పంచ్ గడ్డం శ్రీరాములు, కుంభం శ్రీనివాస్ గౌడ్, ఇంద్రకంటి ఈదయ్య గౌడ్, కుంభం బాలచందర్ గౌడ్, ఇమ్మడి అంజయ్య, గాధగోని వెంకన్న, పందుల వెంకటయ్య, చిన్న మారయ్య, బోడిగె శంకర్ గౌడ్, బోడిగె రమేష్, కుంభం మల్లయ్య, వీరమల ఎల్లయ్య, యాదగిరి, చనగోని గణేష్, పందుల శివ, వీరమల్ల శేఖర్ పాల్గొన్నారు.

# గుమ్మడికాయలు కాదు .... సొరకాయలు

## 10 కేజీల సైజులో సొరకాయలు



కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : పట్టణానికి చెందిన జర్నలిస్టు జూలూరు బసవయ్య ఉత్తమ్ పద్మావతి నగర్‌లో అద్దెకు ఉంటున్నారు. ఈయన ఇంటిపైన సొరకాయ చెట్టు 10 కేజీల సైజులో సొరకాయలు ఉండడంతో అందరూ ఆశ్చర్యపోతున్నారు. తమ కుటుంబం సొరకాయ చెట్టుకు నీరు పోసి, సంరక్షించడంతో మంచి నాణ్యత గల సొరకాయలు కాయడం ఆనందంగా ఉందన్నారు. స్థానికులకు సొరకాయలు పంపుతున్నట్లు కుటుంబ సభ్యులు వివరించారు.

# ప్రభుత్వ భూములను ఇల్లులేని పేదలకు పంపిణీ చేయాలి



నేరేడుచర్ల రూరల్, మేజర్‌న్యూస్ : నేరేడుచర్ల మున్సిపాలిటీ, నేరేడుచర్ల మండలంలోని గ్రామాలలో ఉన్న ప్రభుత్వ భూములను ఇండ్లు లేని నిరుపేదలకు పంపిణీ చేయాలని సోమవారం తహసీల్దార్ సైదులు గౌడ్ కు మండల ఎమ్మార్పీఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఇండ్లు, ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు ఆయా గ్రామాలలో ఉన్న ప్రభుత్వ భూములను నిరుపేదలకు పంపిణీ చేయాలని కోరారు. తహసిల్దార్ తో పాటు మండల అభివృద్ధి అధికారికి వినతి పత్రం అందజేశారు. అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ఉన్న గ్రామాలను గుర్తించి, బిల్డింగ్ శిధిలావస్తకు చేరుకొని ఉన్నాయి. వాటిని మరమ్మతులకు ప్రభుత్వ నిధులతో మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. అంబేద్కర్ కమిటీ హాల్, జగ్జీవన్ రావ్ భవనము, ప్రభుత్వం నిధులు మంజూరు చేసి నిర్మించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యదవల్లి అరుణ్ మాదిగ, టౌన్ అధ్యక్షుడు ఇంజమూరి పున్నయ్య మాదిగ, ఆదిమల్ల బాబురావు మాదిగ, వలదాసు సాయి , శ్రీనుమాదిగ, ఇంజమూరి వెంకటేశ్వర్లు మాదిగ, నన్నెపంగా నాగేష్ మాదిగ, మచ్చ గోపాల్ మాదిగ, మచ్చ రవి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కాంగ్రెస్ అధిష్టానం మంత్రి పదవి ఇవ్వాలి

## గిరిజన శక్తి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కరంటోత్ నరేందర్ నాయక్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని గిరిజన శక్తి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కరంటోత్ నరేందర్ నాయక్ అన్నారు. మునుగోడు నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించి చారిత్రాత్మక తీర్పునిచ్చారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా వెంటనే స్పందించే నాయకుడు అని అటువంటి వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మంత్రివర్గంలో స్థానం కల్పించినట్లయితే మునుగోడు నియోజకవర్గం రాష్టంలోనే ఉత్తమ నియోజకవర్గంగా మారుతుందనడంలో సందేహం లేదన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 స్థానాల్లో 11 స్థానాలను కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని మెజార్టీని అందించిన కోమటిరెడ్డి బ్రదర్స్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థితికి ఎదగాలి

## ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్

## విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేత



చింతపల్లి, మేజర్‌న్యూస్ : విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థితికి ఎదగాలని చింతపల్లి ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జరిగిన ఆట పోటీల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ డాక్టర్. అడపాల వాణి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా విద్యార్థులకు బహుమతులు అందజేస్తూ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఎంపీపీకి ప్రత్యేక ధన్యవాదాలు చెబుతున్నట్టు ఆమె తెలిపారు. పిఆర్‌టియు మండల అధ్యక్షుడు వొలి సుదీర్ కుమార్, అన్వర్ సర్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు. అదే విధంగా వెంకటేశ్వరనగర్, జెడ్పిహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలకు వచ్చిన సందర్భంగా ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్‌కి పిఆర్‌టియు డైరీ ఇచ్చి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అన్యాక్రాంతమవుతున్న వక్ఫ్ భూములను అధికారులు పరిరక్షించాలి

## – వక్ఫ్ భూముల పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ ఎంఏ ఇక్బాల్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ పట్టణంలో అన్యాక్రాంతమవుతున్న వక్ఫ్ భూములను అధికారులు పరిరక్షించాలని యాదాద్రి భువనగిరి వక్ఫ్ భూముల పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ ఎంఏ ఇక్బాల్ అన్నారు. సోమవారం చౌటుప్పల్ పురపాలక పరిధిలోని సర్వే నెంబర్ 356,114లోని 4-27 గుంటల వక్ఫ్ భూమిని ఎంఏ ఇక్బాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చౌటుప్పల్ పురపాలక పరిధి సర్వే నెంబర్ 356 లోని 2-6గుంటలు 114సర్వేనెంబర్‌లోని 2-21గుంటల భూమి కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు కబ్జా చేయాలని చూస్తున్నారని అనేక రకాలైన తప్పుడు పత్రాలు సృష్టించే ప్రయత్నంలో ఉన్నారని దీనిని పరిరక్షణ వేదిక తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. వక్ఫ్ భూములను కాపాడడంలో ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం ఉందని దీన్ని ఆసరా చేసుకొని రాజకీయ పలుకుబడి కలిగిన కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు కబ్జాలు చేయాలని చూస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి చౌటుప్పల్ పురపాలక పరిధిలోని వక్ఫ్ భూమిని సర్వే చేసి వక్ఫ్ బోర్డుకు అప్పచెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చూశారు. అనంతరం ఈ భూములను రక్షించాలని ఆర్డీవో జగన్నాథ రావు మెమోరండం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదిక గౌరవాధ్యక్షులు ఎస్కే లతీఫ్, కన్వీనర్ మహమ్మద్ పాషా, ఎండి గౌస్, ఎండి రహీం, మహమ్మద్ కైఫ్, ఎండి సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపద్బాంధవుడు ముత్తు

## ప్రతినెల 25 మంది నిరుపేదలకు నిత్యవసర వస్తువులు పంపిణీ



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వర్ నగర్‌లో శ్రీ పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు ప్రతినెల 25 మంది నిరుపేదలకు, అనాధలక ఒక్కొక్కరికి ప్రతి ఇంటికి సుమారు 6000 రూపాయల నిత్యవసర వరకు సరుకులు పంపిణీ చేస్తున్నట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నిరుపేదలు ముత్తు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్. ముత్తు మాట్లాడుతూ మా నాన్న ఆశీర్వాదంతో ఆపదలో ఉన్న వారికి అనాధ లకు నిరుపేదలకు మా పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ ఎప్పుడు ముందు ఉంటుందని ఆయన అన్నారు.

# హుండీ లెక్కింపులో పాల్గొన్న సిబ్బంది





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం సోమవారం శ్రీయాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారి 25 రోజుల హుండీ ఆదాయం రూ.2,32,22,689, బంగారము 230 గ్రాములు, మిశ్రమవెండి 4 కిలోల 420 గ్రాములు, విదేశీ రూపాయలు అమెరికా – 593 డాలర్లు, యూఏఈ – 65 దిరామ్స్, ఆస్ట్రేలియా –65 డాలర్స్, కెనడా –220, సింగపూర్–10 ఇంగ్లాండ్–10, సౌదీ అరేబియా –122,యూరోప్ –15,ఒమన్ – 400, మలేసియా – 2 కత్తర్. 23, థాయిలాండ్ – 100, న్యూజిల్యాండ్ 5,బెహరన్ 1/2,డెన్మార్క్ 1000, వియత్నాం 10,000.

# పాలకవర్గ సభ్యుల సన్మాన కార్యక్రమం

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన పాలకవర్గమైన సర్పంచ్ అనుకు, వార్డు సభ్యుల పరిపాలన కాలము 5 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి దుండి రమేష్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమమును నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# రజక సంఘం భవనం ప్రారంభిస్తున్న విప్ బీర్ల అయిలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : పేదల సంక్షేమమే తమ కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. సోమవారం మండలంలోని స్వగ్రామం సైదాపురంలో నూతనంగా నిర్మించిన రజక సంఘ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. త్వరలోనే మిగతా ఐదు గ్యారంటీ స్కీంలు వర్తింపజేస్తామన్నారు. రాజకీయంగా జన్మనిచ్చిన సైదాపురంను ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. అంతకు ముందు వీరభద్రస్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ బీర్ల శంకర్, ఉప సర్పంచ్ దుంబాల సురేఖ వెంకట్ రెడ్డి, నేతలు కానుగు బాలరాజు గౌడ్, దుంబాల వెంకట్ రెడ్డి, గుడిపాటి మధుసూదన్ రెడ్డి, శిఖ ఉపేందర్ గౌడ్, రజక సంఘం నేతలు గంధమల్ల, నర్సింహులు, గంధమల్ల కిష్టయ్య, గంధమల్ల కుమార్, గంధమల్ల శ్రీధర్, గంధమల్ల అశోక్ పాల్గొన్నారు.

# కాలనీవాసుల నీటి కష్టాన్ని తీర్చిన కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్ గౌడ్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : నిత్యం చౌటుప్పల్ పురపాలక పరిధి 17వ వార్డులోని రత్న నగర్‌లో నీటి సమస్యతో కాలనీవాసులు కష్టాలు పడుతుంటే వారి కష్టాన్ని చూసి తన సొంత డబ్బులతో బోరు వేసి కాలనీవాసుల నీటి కష్టాన్ని తీర్చిన స్థానిక కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్ గౌడ్. సోమవారం రత్ననగర్‌లో కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్ గౌడ్ తన సొంత ఖర్చులతో వేసిన బోరుబావిని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నీటి కష్టాలతో బాధపడుతున్న కాలనీవాసుల కష్టాలు తీర్చిన కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్ గౌడ్‌ను ఈ సందర్భంగా అభినందించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో నీటి కొరత సమస్య ఎక్కడైతే ఉంటుందో ఆయా వార్డులలో ప్రజలకు సహకరించి ఎవరైనా దాతలుగా ముందుకు వచ్చి నీటి సమస్యలను తీర్చాలని కోరారు. చౌటుప్పల్ సిపిఎం మున్సిపాలిటీ సహాయ కార్యదర్శి దండ అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఉదార స్వభావంతోటి వార్డు ప్రజల మంచినీటి కష్టాలను తొలగించడానికి తన సొంత బోరును ప్రజల అవసరాల కోసం ఇచ్చినటువంటి సిపిఎం చౌటుప్పల్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్ గౌడ్‌ను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ఎండి బాబా షరీఫ్, బండమీది మల్లేష్, వార్డ్ ఆఫీసర్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# చిట్యాల ఎస్.ఐగా బాధ్యతలు స్వీకరించిన సైదాబాబు

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల నూతన ఎస్.ఐగా డి.సైదాబాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటానని అన్నారు. గతంలో రెండు పర్యాయాలు ఇక్కడ పని చేశానని గుర్తు చేశారు. ప్రజలు నాయకులు అందరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ ఇరుగు రవికుమార్ జిల్లా పోలీస్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు.

# 9వ వార్డులో అండర్ డ్రైనేజి నిర్మాణం పనులు పరిశీలన

## 5లక్షల జడ్పీ నిధులతో డ్రైనేజీల నిర్మాణం



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి పట్టణంలో 9వ వార్డులో జరుగుతున్న అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులను జెడ్పిటిసి తనయుడు, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పసునూరి యుగంధర్ రెడ్డి పరిశీలించారు. డ్రైనేజీ వ్యవస్థ 9వ వార్డులో అస్తవ్యస్తంగా ఉందని కాలనీవాసులు దోమల బెడదతో ఇబ్బంది పడుతున్నామని కోరడంతో జడ్పీ నిధుల నుండి 5లక్షల వ్యయం నిధులతో అండర్ డ్రైనేజీ పనులను 9వ వార్డులో నిర్మిస్తున్నట్లు, ఆ నిర్మాణ పనులను పరిశీలిస్తున్నట్లు పసునూరి యుగేందర్ రెడ్డి తెలియజేశారు. 9వ వార్డు స్లమ్ ఏరియాగా ఉండడంతో అక్కడి ప్రజలు ఇబ్బంది పడుతున్నామని కోరడంతోనే ఈ పనులను జరిపినట్లు తెలిపారు. ఈయనతో పాటు పసుకుల వెంకటేష్ తదితరులున్నారు.

# పోరు గర్జన సభను జయప్రదం చేయండి

## – గ్యార నరేష్



భువనగిరిటౌన్ మేజర్‌న్యూస్ ః వచ్చే నెల 29వ తేదిన హైద్రాబాద్‌లో జరుగు పోరు గర్జన సభను విజయవంతం చేయాలని కోరుతు ఎంఆర్‌పిఎస్ జిల్లా ఇంచార్జ్ గ్యార నరేష్ కరపత్రంను విడుదల చేసారు.ఈ సందర్బంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల శంకర్ ఆద్వర్యంలో జిల్లా ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా గ్యార నరేష్ మాటలాడుతు డప్పు,చెప్పు మరియు వృత్తిదారులకు పెన్షన్ ఇవ్వాలని,పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని ఈ మహ సభలో వక్తలు మాటలాడుతారని,ఈ సమావేశంనకు ముఖ్య అతిధిగా ఎంఆర్‌పిఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ హాజరౌవుతున్నారని తెల్పారు.మంత్రి వర్గంలో మాదిగలకు స్దానం కల్పించాలని,ట్యాంక్‌బండపైన సదా లక్ష్మమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమములో సీనియర్ నాయకులు మీసాల ఉప్పలయ్య,గ్యాద మల్లేష్,బోడ నరేష్,మందుల పరుశరాములు,కొంపల్లి సందీప్,అందె సుధాకర్,సిలివేరు ఆశోక్,ఎర్ర విజయ్,కోట స్వామి దాస్,చింతల రాజు,కీశపాక అనిత,చింతల శంకర్,భూపతి కుమార్ పాల్గోన్నారు.

# పెన్‌పహాడ్ ఎస్ఐగా పెరిక రవీందర్ బాధ్యతలు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : పెన్‌పహాడ్ ఎస్ఐగా పెరిక రవీందర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని, ప్రజల భాగస్వామ్యంతో శాంతి భద్రత పరిరక్షణకు పాటుపడతానని తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా గతంలో ఎస్ఐగా పనిచేసిన నర్సింగ్ వెంకన్న గౌడ్ సూర్యాపేట సిసిఎస్‌కు బదిలీపై వెళ్ళారు.

# సర్పంచ్‌లకు ఆత్మీయ వీడ్కోలు





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం యాదగిరిగుట్ట మండలంలో గల సర్పంచ్‌లకు ఫిబ్రవరి 1తో సర్పంచ్‌ల 5 సంవత్సరాల పదవి కాలం ముగియనున్న నేపద్యంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లకు యాదగిరిగుట్ట మండల పరిషత్ తరుపున ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లకు జ్ఞాపకాలను అందించి శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండలంలో గల ఆయా గ్రామ సర్పంచ్‌లతో పాటుగా ఎంపీడీఓ ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ చీర శ్రీశైలం, ఎంఆర్ఓ, వెంకటేశర్లు, జడ్పీటీసీ తోటకూర అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం, గ్రామ పంచాయితీ భవనాలు ప్రారంభించిన ప్రభుత్వవిప్





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా సోమవారం మోటకొండూరు మండలం మాటూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన గౌడ సంఘ భవనము గ్రామపంచాయతీ భవనాలను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. మాటూరు గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని బీర్ల ఐలయ్య తెలిపారు.

# నార్కట్‌పల్లి ఎస్ఐగా బాధ్యతలు తీసుకున్న అంతిరెడ్డి



చిట్యాల, మేజర్‌న్యూస్ : నార్కట్ పల్లి నూతన ఎస్ఐగా ఎన్.అంతి రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐకి సిబ్బం ది శుభాకాంక్షలు తెలిపారు. ఎస్.ఐ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడతానని పోలీసులంటే ప్రజలతో స్నేహభా వంతో మెలిగే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, గంజాయి, పేకాట, అక్రమ మద్యం విషయాలలో కఠిన చర్యలు తీసుకుంటానని ప్రజల స్వేచ్ఛకు హాని కలిగించే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు.

# ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి బయలుదేరిన ఎమ్మార్పీఎస్ శ్రేణులు



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆదేశాల మేరకు సోమవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ముఖ్యకార్యకర్తల సమావేశానికి తుంగతుర్తి నుండి బయలుదేరిన కార్యకర్తలు మరికంటి అంబేద్కర్, కొమ్ము సోమన్న, వంగాల వెంకన్న, ఉపేందర్ పాల్వాయి, నవిల మల్సూర్, ఏర్పుల గణేష్, బందెల ఆంజనేయులు తదితర మాదిగ నాయకులు పాల్గొన్నారు.

# పేద ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

## జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మడ్డి కృష్ణమూర్తి



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : పేద ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మడ్డి కృష్ణమూర్తి అన్నారు. సోమవారం మండల పరిధిలోని బండ రామారం గ్రామములో ఆయన నివాసంలో నిజం చెపుతాం దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొని మాట్లాడినారు. తెలంగాణలో నూతనంగా ఏర్పడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో ఆరు సంక్షేమ పథకాలు పూర్తిగా పేద ప్రజలందరికీ అందుబాటులోకి వస్తాయని దీనితో అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ఆధ్వర్యంలో పనిచేసి, పార్టీ అభివృద్ధిలో పాలుపంచుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకారపు రాములు, లక్ష్మయ్య, వెంకన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులు ఫారం 18లో దరఖాస్తు చేసుకోవాలి

## ఎమ్మార్వో మహమ్మద్ శంషుద్దీన్

చింతపల్లి, మేజర్‌న్యూస్ : వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల(గ్రాడ్యుయేట్స్) నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉపఎన్నికలలో ఓటరుగా నమోదుకోసం ఫామ్. 18 లో దరఖాస్తు చేసుకోవాలి అని తాసిల్దార్ శంషుద్దీన్ అన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదుకు క్వాలిఫయింగ్ తేదీ : 01.11.2023. అనగా ఈ క్వాలిఫైయింగ్ తేదీకి మూడు సంవత్సరాల ముందు అనగా 01.11.2020 నాటికి డిగ్రీ లేదా తత్సమాన పరీక్ష ఉత్తర్ణులై ఉండాలి. జనరల్ ఓటు హక్కు ఉన్న (సాధారణ ఎన్నికల్లో ఓటరుగా నమోదైన) మండలంలో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. గతంలో గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓటరుగా నమోదై ఓటుహక్కు వినియోగించుకున్నప్పటికీ ఇప్పుడు ఆ ఓటరు జాబితా చెల్లదు. అర్హత కలిగిన (గ్రాడ్యుయేషన్ కలిగి ఉండి నియోజకవర్గంలో సాధారణ నివాసియైన) ప్రతి ఒక్కరు తాజాగా ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సిందే అని అన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా దరఖాస్తుకు ఆఖరు తేదీ 6.02.2024. ఫారం-18ను గడువు తేదీలోగా సంబంధిత ధృవీకరణ పత్రాలతో సహా మీ ఓటుహక్కు ఉన్న మండల తహాశీల్దారు కార్యాలయంలో సమర్పించాలి.

# మున్నూరు కాపులకు ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## ఫైనాన్స్ కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలి

## మా న్యాయమైన కోరికలు తీర్చాలి

## ప్రతి జిల్లా కేంద్రంలో హాస్టల్ భవనాం నిర్మించాలి

## కోట్ల జగదీష్ పటేల్



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపు సంగం ఎంతోకాలంగా వెనుకబడిపోయింది, తాము ఎప్పటినుంచో కోరుకుంటున్నా మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుచేసి ప్రతి సంవత్సరం నిధులు కేటాయించాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ రాష్ట్ర ముఖ్యమంత్రికి వినతి పత్రం ఇస్తున్న సందర్భంగా ప్రతి నియోజకవర్గంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్‌కు సోమవారం నియోజకవర్గం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేసినట్లు మున్నూరుకాపు సంఘం నాయకులు కోట్ల జగదీష్ పటేల్ తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు సంఘానికి విద్యార్థిని విద్యార్థులకు హాస్టల్ భవనం కోసం రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించి నిర్మాణానికి మూడు కోట్ల నిధులు కూడా మంజూరు చేయాలని కోరినారు. మున్నూరు కాపులకు జనాభా ప్రతిపాదికన రాజకీయరంగంలో సైతం సముచిత స్థానం కల్పించాలని కోరినారు. గతంలో మున్నూరు కాపులకు హైదరాబాద్ నగరంలోని కోకాపేటలో గత ప్రభుత్వం 5 ఎకరాల భూమి కేటాయించారని దానికి నిధులు కూడా ఐదు కోట్ల కేటాయించినప్పటికీ అట్టి నిధులు విడుదల కాలేదని ఆ నిధుల విడుదల తో పాటు మరో 5 కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గం మున్నూరు కాపు సంఘం నాయకులు కోట్ల జగదీష్, పెద్ది శెట్టి సుధాకర్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిత్యం ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళుటలో సూర్య దినపత్రిక కృషి అభినందనీయం

## చౌటుప్పల్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మునగాల ప్రభాకర్ రెడ్డి



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : నిజాలను నిర్భయంగా వెలికి తీసేది సూర్య దినపత్రిక అని చౌటుప్పల్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మునగాల ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో చౌటుప్పల్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, ఆరెగూడెం గ్రామ సర్పంచ్ మునగాల ప్రభాకర్ రెడ్డి,సూర్య దినపత్రిక నూతన సంవత్సర 2024 డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి అధికారులకు మధ్య వారధిగా బలహీనవర్గాలకు అండగా నిత్యం ప్రజల పరిష్కారం కోసం నిజాలను నిర్భయంగా వెలికి తీయడంలో సూర్య దినపత్రిక అండగా నిలిచిందన్నారు. ప్రజా సమస్యల కోసం పాటుపడుతూ అధికారులతో పాటు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళుటంలో సూర్య దినపత్రిక పాత్రికేయులు చేస్తున్న కృషిని ఈ సందర్భంగా కొనియాడారు.

# ఎడమ కాలవకు నీటిని విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలి

## జూలకంటి రంగారెడ్డి



హాలియా, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా నీటిని విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలని మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఎడమ కాలువ సూరేపల్లి మేజర్ వద్ద జాతీయ రహదారిపై తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మేజర్ కింది గ్రామాల రైతులు రాసారోకో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ చెరువులను బోర్ల ను నమ్ముకొని ఎడమ కాల కింద రైతులు 30 శాతం మంది వరి పంటలు వేశారని నేడు అవి ఎండిపోయే దశలో ఉన్నాయని అన్నారు. రైతుల కష్టపడి ఎకరాకు 25వేలు ఖర్చు పెట్టి ఉన్నారని తెలిపారు. చెరువులు, బావులు బోర్లు, కుంటలు పూర్తిగా ఎండిపోయి, భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోయాయని ఈ సందర్భంలో సాగర్ ఎడమ కాలువ ద్వారా తాగునీటి కోసం, సాగునీటి కోసం నీటిని విడుదల చేసి చెరువులు కుంటలు నింపాలని, ఎండిపోతున్న పంటను కాపాడి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు. రిజర్వాయర్లు నీటి నిలువ లేదని సాకుతో నీటి విడుదలను ప్రభుత్వం అలసత్వం చేస్తే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని, అనేకమంది అప్పులపలే ఆత్మహత్య చేసుకునే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. గతంలో ప్రభుత్వాలు ప్రాజెక్టులో 505 టీఎంసీలు ఉన్నప్పుడు కూడా రైతు సంఘం వత్తిడి తో రైతన్నకి తాగునీటి అందించిన సందర్భాలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. ఎడమ కాలువ కింద ఉమ్మడి నల్లగొండ జిల్లా ఖమ్మం జిల్లాలలో అనేక మంది రైతులు ఎన్నో ఆశలతో రబిలో వరి పంటలు సాగు చేస్తున్నారని వారబందిగానైనా ఒకసారి నీటిని విడుదల చేసి రైతన్న ఆదుకోవాలని చెప్పి, ముఖ్యమంత్రిని, భారీ నీటిపారుదల శాఖ మంత్రులను కలిసి వినతి పత్రం అందించామని ప్రభుత్వంలో ఇప్పటికి కదలిక లేదని వెంటనే ప్రభుత్వ స్పందించి అధికారుల, స్థానిక ఎమ్మెల్యేల ద్వారా సమస్యలను గుర్తించి పరిశీలించి నిర్ణయం తీసుకొని, నీటి విడుదల చేసి రైతులను, మూగజీవాలను ఆదుకోవాలని ఆయనంటే సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రాజెక్టులో సరైన నీటిలో లేకపోతే ప్రాజెక్టు పైన ఉన్న ఆల్మట్టి నుంచి కర్ణాటక ప్రభుత్వం సంప్రదించి రైతులను ఆదుకునే ప్రయత్నం చేయాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, కూన్ రెడ్డి నాగిరెడ్డి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, కందుకూరు కోటేష్, మోటమర్రి వెంకటేశ్వర్లు, కొత్తపల్లి వెంకటయ్య, కోమండ్ల గురువయ్య, నలబోతు సోమయ్య, మలికంటి చంద్రశేఖర్, కుంచెం శేఖర్, రైతులు రావుల ముసలయ్య, నరసింహ, జానపాటి సైదయ్య, సింగడిశెట్టి నాగయ్య, కొండేటి సైదయ్య, రావుల ఆంజనేయులు, కొండేటి నాగయ్య, చారి, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇప్పుడున్న సర్పంచులనే పర్సనల్ ఇంచార్జ్‌గా నియమించాలి

## – చౌటుప్పల్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మునగాల ప్రభాకర్ రెడ్డి

### పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేసి సర్పంచుల ఆత్మహత్యలను నివారించాలని డిమాండ్ చేస్తూ చౌటుప్పల్‌లో రోడ్డుపై బైఠాయించిన సర్పంచులు






చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : అభివృద్ధి పనులకు అప్పులు తెచ్చి బిల్లులు మంజూరు కాకపోవడంతో రాష్ట్రంలో సర్పంచులు ఆత్మహత్య చేసుకుంటున్నారని వెంటనే పెండింగ్ బిల్లులను ప్రభుత్వం విడుదల చేయాలని చౌటుప్పల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, ఆరెగూడెం గ్రామ సర్పంచ్ మునగాల ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని సర్పంచుల ఆత్మహత్యలను నియంత్రించాలని చౌటుప్పల్ నారాయణపురం మండలాల సర్పంచులు రోడ్డుపై బైఠాయించి రాష్ట్ర రోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మునగాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పల్లె ప్రగతి,వైకుంఠధామాలు, ప్రకృతి వనాలు అని ఎన్నో అభివృద్ధి పనులకు బయట నుండి సర్పంచులు వడ్డీలకు తీసుకొని డబ్బులు తీసుకువచ్చి పెట్టి ప్రభుత్వం నుండి నిధులు రాకపోవడంతో సర్పంచులు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మరో మూడు రోజుల్లో సర్పంచుల పదవి కాలం ముగుస్తుండడంతో సర్పంచులనే పర్సనల్ ఇంచార్జ్‌గా నియమించాలని, పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేసి సర్పంచుల ఆత్మహత్యలను నివారించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డదని ఎన్నికల సందర్భంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్పంచులకు న్యాయం చేస్తానని తెలియజేశారని రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ బిల్లులను కాలయాపన చేసిందని ఇప్పుడున్న ప్రభుత్వమైనా కూడా పెండింగ్ మిల్లులను వెంటనే మంజూరు చేసి సర్పంచుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బాతరాజు సత్యం, కాయతి రమేష్, బచ్చ రామకృష్ణ, సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి, వెల్వర్తి యాదగిరి, వాకిటి భూలక్ష్మి, బూరుగు చంద్రకళ, చిన్నం లావణ్య, రంగారెడ్డి, చౌట వేణు, నరసింహ నాయక్, కొర్పూరి సైదులు, నారాయణపురం మండలం అల్లందేవి గ్రామ సర్పంచ్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# బిజెపిని ఓడించడం నిజమైన దేశభక్తుల కర్తవ్యం

## – పోతినేనీ సుదర్శన్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : రానున్న సాధారణ ఎన్నికల్లో బిజెపిని ఓడించడం నిజమైన దేశభక్తుల కర్తవ్యంగా తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు. సోమవారం స్థానిక పద్మావతి ఫంక్షన్ హాలులో ఎండి పాషా, దండ అరుణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన పట్టణ విస్తృతస్థాయి సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు గడుస్తున్నా రాజ్యాంగ విలువలను ప్రజల యోగక్షేమాలను మరిచి ప్రభుత్వ పథకాల అమలును నిర్వీర్యం చేస్తున్నారని అదేవిధంగా 10 సంవత్సరాల కాలంలో బిజెపి ప్రభుత్వం మతోన్మాద విధానాలను ప్రజలకు అంటగట్టి రాజకీయం చేయాలని చూస్తుందని వారన్నారు. మొదటి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు, జన్ధన్ యోజన కింద ప్రజల అకౌంట్లోకి 15 లక్షల రూపాయలు ఎక్కడ పోయాయని వారు ప్రశ్నించారు. అదేవిధంగా రైతుల పొట్టకొట్టే నల్ల చట్టాలను తీసుకురావడం, పోరాడి సాధించిన కార్మిక చట్టాలను సవరణల పేరుతో తగ్గించడం అనేక రకాల ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ మతం పేరుతో కులం పేరుతో ఉన్మాదాన్ని ప్రేరేపిస్తుందని, అదేవిధంగా దేశ అభివృద్ధిని మరిచిపోయి రైతాంగాన్ని కార్మిక వర్గాన్ని ఉపాధి విద్యను విస్మరిస్తుందని వారన్నారు. బిజెపి అధికారంలో ఆర్థిక పురోగతి మరిచి కార్పోరేట్ సేవ చేస్తుందని అదేవిధంగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం ప్రభుత్వ వాటాలను ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పడం అనేక రకాల ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని వారన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్, కార్యదర్శివర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి, పట్టణ కార్యదర్శి బండారు నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు అవ్వరు రామేశ్వరి, గడ్డం వెంకటేష్, నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, గుండు నరసింహ, ఆకుల ధర్మయ్య, బత్తుల దాసు, ఉష్కాగులా శ్రీనివాస్, ఎర్ర ఉషయ్య, చేకూరి ఈదయ్య, స్వామి, రమేష్, గోశిక స్వామి, జయమ్మ, యాదమ్మ, మల్లేష్, ప్రకాష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి వాలీబాల్‌కి ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థి



నిడమనూరు, మేజర్‌న్యూస్ ః నిడమానూరు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న పేర్ల తరుణ్ మే 5 నుంచి 20 వరకు ఢిల్లీలో నిర్వహించనున్న సీనియర్స్ నేషనల్ వాలీబాల్ పోటీలకు ఎంపిక అయ్యాడు. పేర్ల తరుణ్ నేషనల్ వాలీబాల్ పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రంజిత, ఫిజికల్ డైరెక్టర్ గిరి, వరప్రసాద్, ఇతర అధ్యాపకులు తరుణ్ ని అభినందించారు.

# నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః గరిడేపల్లి మండలం వెల్దండ గ్రామం లో సిపిఎం పార్టీ నాయకుడు శీలం రాములు అనారోగ్యంతో మరణించారు. ఆయన పార్థివ దేహానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరపట్ల వెంకటేశ్వరరావు ఎర్రజెండా కప్పి పూలమాలతో నివాళులర్పించారు. రాములు వ్యవసాయ సామాజిక



కుటుంబంలో పుట్టినప్పటికీ తను నమ్మిన సిద్ధాంతం కోసం చివరిదాకా ఎర్రజెండా కోసమే తుది శ్వాస వరకు పనిచేశాడని వెంకటేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్, మండల కమిటీ సభ్యులు ఏనాల సోమయ్య, మాజీ ఎంపీటీసీ సుశీల, అంబటి భిక్షం, సత్యనారాయణ, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

# డిండిలో పశువుల సంత

## – బుధవారం వేలం పాట నిర్వహన సర్పంచ్ మేకల సాయమ్మ కాశన్న





డిండి, మేజర్‌న్యూస్ ; డిండి గ్రామ పంచాయితి ఆద్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేయబోయె పశువుల సంత వేలం పాట బుదవారం 31-1-2024న చేపట్టనున్నట్లు గ్రామ సర్పంచ్ మేకల సాయమ్మకాశన్న సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రకటనలో తేల్పిన విదంగా బదవారం ఉదయం 11 గం॥లకు స్తానిక గ్రామ పంచాయితి కార్యాలయం వద్ద నిర్వహించనున్నట్లు తెలిపారు. బహిరంగ వేలంలో పాల్గోన దలిచిన వారు మంగళవారం తేది 30-1-2024 న ఉదయం 9 గం॥ల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు రు॥లు 5000. ( ఐదువేలు) గ్రామ కార్యదర్శికి చేల్లించి రసీదు పోందాలని కోరారు. డిపాజిట్ చేల్లించిన వారుమాత్రమే వేలం పాటలో పాల్గోనే ఆవకాశం వుందని ఆమే తెలియజేశారు. గ్రామ ప్రముఖులు ప్రజా ప్రతినిదులు బుదవారం జరిగే వేలం పాటవద్దకు రావాల్సిందిగా కోరారు. బహిరంగ వేలంలో పాట దక్కనివారి డిపాజిట్‌లు తిరిగి వారికే చెల్లించబడునని తెలిపారు.

# ఉత్తమ ఆర్డీవోను సన్మానించిన క్రైస్తవ నాయకులు వి.ఏసయ్య



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : ఉత్తమ ఆర్డీవోగా అవార్డు అందుకున్న సూర్య నారాయణను క్రైస్తవ నాయకులు, పాస్టర్ వి ఏసయ్య సన్మానించారు. పాస్టర్ ఏసయ్య మాట్లాడుతూ ఆర్డీఓ సూర్యనారాయణ ఉత్తమ సేవలందించి అందరి అభిమానం పొందారన్నారు. ఘనంగా సత్కరించారు.

# గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్న హసన్ జానీ








కోదాడ, మేజర్‌న్యూస్ : మండలంలోని యర్రవరం గ్రామానికి చెందిన హసన్ జానీ తమిళనాడులో కరైకుడి అలగప్ప యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందారు. యూనివర్సిటీ కాన్వకేషన్‌లో తమిళనాడు గవర్నర్ ఆర్ ఎన్ రవి చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు. యూనివర్సిటీ వైస్ చాన్సలర్, రిజిస్ట్రార్, హసన్ జానీ కుటుంబసభ్యుల సమక్షంలో డాక్టరేట్ పొందడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. షేక్ ఉద్దండు, పోతుల శ్రీకాంత్, ఇతర కుటుంబ సభ్యులు, బంధువులు మిత్రులు హర్షం వ్యక్తం చేసి హసన్ జానీకి అభినందనలు తెలిపారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే



కోదాడ, మేజర్ న్యూస్ : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే కోరారు. డీఎస్పీ కార్యాలయంలో సర్కిల్ ఇన్ స్పెక్టర్లతో సమావేశం నిర్వహించారు. గంజాయి కేసుల్లో ప్రణాళికాబద్ధంగా దర్యాప్తు చేయాలన్నారు. కేసుల్లో నిందితుల గుర్తింపు రికార్డు చేయాలన్నారు. సీఐలు రాము, వీరరాఘవులు, రామకృష్ణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇదేనా సుపరిపాలన ?

నడిగూడెం, మేజర్‌న్యూస్ ః ఏలినవారి లీలలు రోజురోజుకీ వింత గొల్పుతున్నాయి. సుపరిపాలనకు తమను తామే ఓ నమూనాగా ప్రచారం చేసుకునేవాళ్లు, అవినీతి అక్రమాలకు ఆమడదూరమని ప్రకటించుకునేవాళ్లు, క్రమశిక్షణకు నిబద్ధతకు మారుపేర్లమని నీతులు బోధించేవాళ్లు ఏపాటి పనిమంతులో ఆచరణలో పదేపదే రుజువవుతున్నది. వీరి విధానాల ఫలితంగా దగాపడిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించండి మొర్రో అంటూ వీధుల్లోకొచ్చి పోరాడుతుంటే విధులు మరిచిన నేతలు వింత వింత విన్యాసాలు చేస్తూ ప్రజలను, ప్రజా ఉద్యమాలను అపహాస్యం చేస్తున్నారు. దేశవ్యాపితంగా రైతాంగం ఆకలి చావులతో, ఆత్మహత్యలతో అల్లాడుతుంటే నేతలు యోగాసనాలు వేసుకోండి అంటూ సూక్తులు వల్లిస్తున్నారు.

# మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది

## – కార్పొరేట్ ఇన్స్టిట్యూషనల్ ట్రైనర్ బిజినెస్ కన్సల్టెంట్ కృష్ణ ప్రసాద్




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : మన భవిష్యత్తును మలుచుకోవడం మన చేతుల్లోనే ఉందని కార్పొరేట్ ఇన్స్టిట్యూషనల్ ట్రైనర్, బిజినెస్ కన్సల్టెంట్ స్పీకర్ కృష్ణ ప్రసాద్ అన్నారు. బ్లూ రిబ్బన్ ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, నల్గొండ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాలలో వృత్తి మార్గదర్శకత్వం వ్యక్తిత్వ వికాసం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ రకాల ఉద్యోగాలకు సంబంధించి ఇంటర్వ్యూలలో నడుచుకునే విధానం, మెలకువలు, అలాగే ఉద్యోగాల అవకాశాల విషయంలో దశ నిర్దేశం చేశారు. విదేశాలలో ఉద్యోగ అవకాశాలు విద్యా అవకాశాల గురించి విద్యార్థులకు సవివరంగా వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ అనుమానాలను కూడా నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ ఉపేందర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సయ్యద్ మునీర్, టిఎస్‌కెసి సమన్వయకర్త కె.నాగిరెడ్డి, బ్లూ రిబ్బన్ ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, నల్గొండ ఇంచార్జ్ శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్టు 1976ను పునరుద్ధరించాలి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ఫిబ్రవరి 16 సమ్మె జయప్రదం చేయండి సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ ఆక్ట్1976ను కాపాడాలని కోరుతూ ఫిబ్రవరి 16న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటిటివ్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ రాజు బట్ పిలుపునిచ్చారు. ఆదివారం తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రెసెంటేటివ్స్ యూనియన్  వార్షిక జనరల్ బాడీ సమావేశాలు నల్గొండ పట్టణంలోని దొడ్డి కొమురయ్య భవన్‌లో యూనియాన్ జిల్లా అధ్యక్షుడు చేరిపల్లి నిరంజన్ అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా టిఎంఎస్‌ఆర్‌యు రాష్ట్ర జనరల్ కార్యదర్శి ఐ.రాజుభట్, సీఐటీయూ రాష్ట్ర సీఐటీయూ ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, సీఐటీయూ జిల్లా జాయింట్ సెక్రటరి దండంపల్లి సత్తయ్య, టిఎంఎస్‌ఆర్‌యు రాష్ట్ర నాయకుడు కోటా సుధాకర్ లు మాట్లాడుతూ సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయీస్ యాక్ట్ 1976ను పునరుద్దరించి కాపాడాలని, సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయీన కు చట్టబద్ధమైన పని విధానాలను రూపొందించాలని కోరారు. మెడికల్ రిప్రజెంటేటివ్స్ గవర్నమెంట్ హాస్పిటల్స్ నందు ఇనిస్టిట్యూషన్స్‌లో పని చేసుకునేందుకు ఉన్న అడ్డంకులు తొలగించాలి. ఆ పని చేసుకోవటం మెడికల్ రిప్రజెంటేటివ్ యొక్క హక్కుగా గుర్తించాలి. మందులు, మందుల పరికరాలపై ఉన్న జీఎస్టీని తొలగించాలి. మందుల ధరలు తగ్గించాలి. డేటా యొక్క గోప్యతను కాపాడాలి. యాజమాన్యాలకు అమ్మకాల ఒత్తిడి గురించి మెడికల్ రిప్రజెంటేటివ్స్‌ను వేధించవద్దు, బలి చేయవద్దు. ట్రాకింగ్ పరికరాల ద్వారా వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించవద్దు. పనిచేసే ప్రదేశాలలో ఎటువంటి అడ్డంకులు లేకుండా పనిచేసుకునే వెసులబాటు కల్పించాలి. ఈ సభలో  ఫిబ్రవరి 16 జరిగే సమయంలో జయప్రదం చేయాలని ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్గొండ సబ్ యూనిట్ సెక్రటరీ రావుల రవి కుమార్,  కోశాధికారి పోలా రమేష్, కార్యవర్గం సభ్యులు, జీవన్, అనిల్, మహేష్, నరేష్, కమిటీ సభ్యులు రాంబాబు, శ్రీవారి, నాగరాజు, చందు, అఖిలేష్, తివారి, మధు, శ్రీనివాస్, రామస్వామి, పాల్గొన్నారు. అనంతరం నల్లగొండ సబ్ యూనిట్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు చెరుపల్లి నిరంజన్, ప్రధాన కార్యదర్శి –రావుల రవికుమార్, కోశాధికారి – పోలా రమేష్, ఉపాధ్యక్షులు సిహెచ్ మహేష్, ఉపాధ్యక్షులు సిహెచ్ అనిల్, ఉప కార్యదర్శి పి జీవన్ ఉప కార్యదర్శి సోమస్వామి, కార్యవర్గ సభ్యులని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.




# ఇండ్లులేని వారందరికి ఇండ్లు కేటాయించాలి

## – పల్లెర్ల అంజయ్య



భువనగిరిటౌన్, మేజర్‌న్యూస్ ః భువనగిరి పట్టణ మరియు మండల పరిదిలోని ఇల్లులేని వారికి ఇంటి స్దలం కేటాయించి,ఇంటి నిర్మాణంనకు రూ॥5లక్షలు కేటాయించాలని,నిర్మాణ పూర్తి అయిన డబుల్ బెడ్ రూం ఇండ్లను అర్హులైన పేద ప్రజలకు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య ఆద్వర్యంలో సోమవారం భువనగిరి ఎంఆర్‌ఓ అంజిరెడ్డికి వినతి పత్రంను ఇచ్చారు.అనంతరం అంజయ్య మాటలాడుతు గత ప్రభుత్వ హయంలో అర్హులైన పేదలకు భువనగిరి పట్టణంలోని డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తామని ఎన్నికల ముందు డ్రా తీసి నేటికి ఇవ్వలేదని,కాంగ్రేస్ పార్టీ ఎన్నికలలో భాగంగా పేదలకు ఇండ్ల స్దలంతో పాటు ఇంటి నిర్మాణం కొరకు రూ॥5లక్షలు ఇస్తామని హమీ ఇచ్చారని,అట్టి హమీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమములో నాయకులు దయ్యాల నరసింహ,కొండాపురం యాదగిరి,బొల్లెపల్లి కిషన్,నాగరాజు,చంద్రయ్య,లక్ష్మినర్సయ్య,ఎల్లయ్య తదితరులు పాల్గోన్నారు.

# విద్యారంగం పట్ల పాలకులు నిర్లక్ష్యం తగదు

## – వనం రాజు



భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న డైట్ బిల్లులు, పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు రియబంర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని కోరుతు ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు బుర్ర అనిల్, వనం రాజు కాంగ్రేస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తు సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమములో అదనపు కలెక్టర్ భాస్కర రావుకు వినతి పత్రంను ఇచ్చారు.అనంతరం వారు మాటలాడుతు తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ వసతి గృహలు, గురుకులాలు, కెజిబివిలు, యూనివర్సిటీలకు గత జూన్ నుండి డైట్ బిల్లులను విడుదల చేయాలని, పెండింగ్‌లో ఉన్న 7200 స్కాలర్‌షిప్ మరియు ఫీజు రియబంర్స్‌మెంట్ విడుదల చేయాలని,అద్దె భవనాలలో నడుస్తున్న వాటికి పక్కా భవనాలను వెంటనే నిర్మించాలని డిమాండ్ చేసారు. గత ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు ఇప్పటికి జివో ఇవ్వలేదని, 2015నాటి ధరలకు అనుగుణంగానే నేటికి అమలు అవుతున్నాయని అన్నారు.నేటి ధరలకు అప్పటి ధరలు సరిపోవడం లేదని అన్నారు.ఈ ప్రభుత్వం అయిన విద్యరంగం పట్ల నిర్లక్ష్యం చూపితే రానున్న రోజులలో విద్యార్దులను చైతన్యం చేసి ఉద్యమాలకు సిద్దం అవుతామని తెల్పారు.

# అరణ్యాం

తిప్పర్తి, మేజర్‌న్యూస్ ః అడవులు భద్రంగా ఉంటే మనుషులు క్షేమంగా ఉంటారు. ఈ చిన్న విషయం తెలియక కాదు, తెలిసీ అడవుల విధ్వంసాన్ని ఆపలేకపోవడం ఆధునిక మానవుని దుస్థితి. మరీ ముఖ్యంగా సంపన్న వర్గాల, సంపన్నదేశాల విధానాలు అడవుల క్షయానికి దారితీస్తున్నాయి. ఇటీవల అమెజాన్ అడవులు దగ్ధం కావడం పర్యావరణవేత్తల్ని, ప్రకృఎతి ప్రేమికుల్ని తీవ్ర ఆందోళనకు లోను చేసింది. ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. తమ అభివృఎద్ధికి ఆటంకమైతే అడవుల్ని ఉపేక్షించడం సాధ్యం కాదన్నది పాలకుల సమాధానం.

మన దగ్గర నల్లమల్లలో యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా వినిపించిన తీవ్ర నిరసనల నేపథ్యంలో వాటిని అనుమతించబోమని పాలకులు చెప్పారు. అయినప్పటికీ ఆచరణలో ఏం జరుగుతుందన్నది ప్రశ్నే.. ఆదిమానవుల నివాసం అరణ్యమే. అరణ్యాల్ని దాటుకొని ప్రయాణించే క్రమాన చెట్లని నరికివేసి, వ్యవసాయయోగ్యమైన భూములుగా మార్చారు. అంతమాత్రాన ఇవాళ భారీ ప్రాజెక్టులు, మైనింగ్ తవ్వకాల కోసం వేలాది హెక్టార్ల అడవుల్ని నిర్మూలించడం క్షంతవ్యం కాదు. ఎందుకంటే జీవవైవిధ్యం సమతుల్యం మీదనే మానవుని జీవనం ఆధారపడి ఉంది. ఉత్తరాఖండ్‌లో ఉవ్వెత్తున వచ్చిన వరదలకు, అక్కడ కొండల మీద నిర్మించిన ప్రాజెక్టులే కారణమని పర్యావరణవేత్తలు తేల్చిచెప్పారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం బోర్డులు పెట్టాలి



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ ః ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార చట్టం హక్కు బోర్డులు పెట్టాలని సమాచార హక్కు వికాస సమితి మండల ప్రధాన కార్యదర్శి పోతుగంటి సైదులు శాలిగౌరారం తహసిల్దార్ పాల్‌సింగ్ కు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. సమాచార హక్కును జిల్లాలో సమర్ధవంతంగా అమలు చేయాలని, కార్యాలయాల్లో బోర్డులు నిర్వహణలో నిర్లక్ష్యం వహించకూడదన్నారు. కార్యాలయాల్లో పెట్టిన బోర్డుల్లో ఆర్‌టిఐ తాజా సమాచారం ఉండాలన్నారు. సమాచారంను తెలుగులో ప్రతి పౌరుడికి అర్ధమయ్యేలా ఉండాలన్నారు.

# అక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు

## ఎస్ఐ చందా వెంకటేశ్వర్లు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన ఐతరాజు సత్తయ్య (60) కొంత కాలంగా కిరాణా షాపు నడుపుతూన్నాడు. విశ్వసనీయ సమాచార మేరకు స్థానిక ఎస్సై చందా వెంకటేశ్వర్లు సోమవారం తమ సిబ్బందితో కలిసి  దాడులు నిర్వహించగా కిరాణా షాపులో 27 బాటిల్ మద్యం బాటిల్ పట్టుబ డినట్లు తెలిపారు.కేసు నమోదు చేసి మద్యాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. ఎవరైనా గ్రామాలలో బెల్ట్ షాపు ద్వారా అక్రమ మద్యం అమ్మితే ఉపేక్షించేది లేదని తెలిపారు.

# మౌన యుద్ధం మనిషి మిన్న

తిప్పర్తి, మేజర్‌న్యూస్ ః మనిషికన్నా మనిషి మాటకున్న విలువ మిన్న మనుషుల మధ్య మాటలకున్న విలువ మరీ మిన్న మనుషుల మధ్య మాట కరువైనవుడు శ్మశాన నిశ్శబ్దం రాజ్యమేలుతుందిపభ్రుత్వానికీ ప్రజలకూ మధ్య మాట కరువైనవుడు రాజ్యమే ఒక శ్మశానాన్ని తలపిస్తుంది– అవును! ఇప్పుడు కాశ్మీర్‌లో అదే జరుగుతోంది. ఉగ్రవాదానికి–కేంద్రానికి మధ్య అంటూ మొదలైన యుద్ధం ఇప్పుడు కేంద్ర పాలక పార్టీకి – కాశ్మీర్‌లోని ప్రజాస్వామ్య పార్టీలకూ మధ్య కేంద్రీకృఎతమైంది. ఫలితంగా కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రులు ముగ్గురూ చెరసాలలో మగ్గుతున్నారు. భారతదేశ చరిత్రలో కనీవినీ ఎరుగుని విపరీతమిది. తలచుకుంటేనే వొళ్లంతా జలదరించే అనూహ్యమైన అప్రజాస్వామిక పరిణామమిది. మరీ ముఖ్యంగా భారతదేశ జాతీయజెండా కాశ్మీర్‌లో సగర్వంగా ఎగిరేందుకు జీవితాంతం చావుకు ఎదురీది శ్రమించిన 81ఏండ్ల కురువృఎద్ధుడు, మాజీ ముఖ్యమంత్రి ఫరూఖ్ అబ్దుల్లాను అరెస్టు చేయడం. ఫరూఖ్ అబ్దుల్లా విషయంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు పరమ దుర్మార్గమైనది. ఆర్టికల్ 370ని రద్దు చేసిన ఆగస్టు 5 నుంచే ఫరూఖ్‌ను గృఎహనిర్బంధంలో ఉంచారు. ఆగస్టు 6న కేంద్ర హౌం మంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రసంగిస్తూ ఫరూఖ్‌ను అరెస్టు చేయడం కానీ, నిర్బంధంలోకి తీసుకోవడం కానీ జరగలేదని నిస్సిగ్గుగా పచ్చి అబద్ధమాడారు. దీంతో తమిళనాడుకు చెందిన ఎండీఎంకే నేత.

సూర్య



# గామ్ ఛలో అభియాన్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : గామ్ ఛలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా నల్లగొండ జిల్లా పార్టీ కార్యాలయంలో మండల కో ఆర్డినేటర్స్‌లతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్ విచ్చేసి, మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రతి మండలంలోని ప్రతి గ్రామంలో ఫిబ్రవరి 4 తేదీ నుండి 11 వరకు ప్రతి ప్రవాసి కార్యకర్త గ్రామంలో 24 గంటలు ఉండి, మన ప్రధాన మంత్రి ప్రవేశ పెట్టిన అనేక కేంద్ర పథకాల గురించి, గత 10 సంవత్సరాల పాలనలో దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలిచేలా చేసిన విషయాలను ఇంటిటికి తెలియజేయాలని అలాగే ప్రతి మండలంలో కమిటీలు, శక్తి కేంద్రం, బూత్ కమిటీలు, పన్నా కమిటీలు, వాట్సాప్ గ్రూప్‌లు ఆక్టివ్‌గా ఉండేలా చేసి, రాబోయే ఎంపీ ఎన్నికలో నల్గొండ పార్లమెంట్ మన పార్టీ గెలిచేల కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, జిల్లా కో ఆర్డినేటర్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, కిసాన్ మోర్చ జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూధన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజశేఖర్ రెడ్డి, కార్యక్రమ జిల్లా కో-కన్వీనర్ పెరిక మునికుమార్, దాసోజు యాదగిరి చారి, కంచర్ల విద్యాసాగర్, మండల/పట్టణ బీజేపీ అధ్యక్షులు, పట్టణ/మండల కో-ఆర్డినేటర్‌లు, కో-కోఆర్డినేటర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కలియుగ హరిహర క్షేత్రంలో ప్రత్యేక అభిషేకాలు పూజలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం వింజమూరు గ్రామం సమీపంలోని శ్రీ కలియుగ హరి హర క్షేత్రంలో పుబ్బ నక్షత్రము సందర్భంగా సోమవారం శ్రీ గోదాదేవి అమ్మవారికి, రామలింగేశ్వర స్వామికి, సంకట హర చతుర్థి సందర్భంగా శ్రీ కార్యసిద్ధి గణపతి స్వామికి వైభవంగా అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద బ్రాహ్మణులు, ట్రస్టు సభ్యులు యాదమ్మ, వివిధ గ్రామాల భక్తులు తదితరులు ఉన్నారు.

# వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించండి

## - అదనపు కలెక్టర్ భాస్కర రావు

భువనగిరికలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః ప్రజావాణీ కార్యక్రమములో జిల్లా వ్యాప్తంగా ప్రజల నుండి వచ్చిన ఫిర్యాధులను తీసుకుని వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భాస్కర రావు అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణీ కార్యక్రమమును సమావేశ మందిరంలో నిర్వహించగా ప్రజల నుండి 22 ధరఖాస్తులు వచ్చాయని,అందులో రెవిన్యూ-7,జిల్లా ఉపాధి కల్పన శాఖ-4, పోలీసు-3, మున్సిపాలీటి-1,జిల్లా పంచాయితీ-1,పంచాయితీ రాజ్-1, నీటిపారుదల-1, వైద్యశాఖ-1,ఆటవి శాఖ-1,డిపిఆర్‌వో-1,రోడ్లు భవనాల శాఖ-1 చోప్పున వచ్చినాయి.ఈ కార్యక్రమములో జిల్లా రెవిన్యూ అధికారి పద్మజారాణి, సైపరింటెండెంట్ నాగేశ్వర చారి తదితరులు పాల్గోన్నారు.



# కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్



హాలియా, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా కలెక్టర్ హరి చందనని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కొనసాగించాలని, నియోజకవర్గంలోని ఉన్న పెండింగ్ సమస్యలను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్‌ని కోరిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్.

# కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే, మాజీ ట్రైకార్ చైర్మన్



హాలియా, మేజర్‌న్యూస్ : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్. జనవరి 31వ తారీఖున నాగార్జునసాగర్‌లో రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే నాగార్జునసాగర్ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా రావలసిందిగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ని ఆహ్వానించిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్, మాజీ ట్రైకార్ చైర్మన్ రాంచందర్ నాయక్.

# స్పటిక లింగానికి పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతో పాటు ప్రత్యేక అర్చనలు చేపట్టా రు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాత గుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి 7 గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి 8 గంటల 15 నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన. సోమవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 28,05,407.

# సూర్య కథనానికి స్పందించిన మిషన్ భగీరథ మండల యంత్రాంగం



చిలుకూరు, మేజర్‌న్యూస్ః చిలుకూరు మండల కేంద్రంలో మిషన్ భగీరథ పై 26-01-2024 శుక్రవారం రోజున, భగీరథ పైప్‌లైన్ లీక్, వృథాగా పోతున్న త్రాగునీరు వార్తా శీర్షికను ప్రచురణ చేయడం జరిగింది. సూర్యలో వచ్చిన ఈ వార్త శీర్షికను చూసిన మిషన్ భగీరథ మండల అధికా యంత్రాంగం దీనిపై స్పందించి పైపు పగిలి నీరు లీక్ అవుతున్న చోట జెసిబి సహాయంతో మరమ్మత్తుల పనులను సోమవారం ప్రారంభించారు. సూర్య లో వచ్చిన వార్తా సమాచారంను తెలుసుకొని వెంటనే స్పందించి త్వరగా మరమ్మత్తులు ప్రారంభించిన మిషన్ భగీరథ మండల అధికార యంత్రాంగానికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# పార్టీ మీటింగా......

# మండల సర్వసభ్య సమావేశమా.....

## దిగిపోతున్న సర్పంచ్‌ల దగ్గర నుండి రూ. 10 వేలు ముక్కుపిండి వసూలు చేసినట్లు ఆరోపణలు

## అధికార పార్టీ నాయకులను కాదని ప్రతి పక్ష పార్టీ నాయకులకు ఆహ్వానం

## సమావేశంలో మండల స్థాయి అధికారల ప్రతులు పూర్తిగా చదవకుండానే సన్మానాలతో ముగించిన వైనం

## దీనిపై కలెక్టర్‌తో విచారణ జరిపించాలని అధికార పార్టీ నాయకలు డిమాండ్






చివ్వెంల, మేజర్‌న్యూస్ ః ప్రతి మూడు నెలలకు ఓసారి మండల సమస్యలపై నిర్వహించాల్సిన మండల సర్వసభ్య సమావేశం పూర్తిగా ప్రతిపక్ష పార్టీ సమావేశంగా మారిపోయింది. ప్రతులు చదవాల్సిన అధికారులను చదవనీయకుండా కేవలం సర్పంచుల సన్మాన సభగా సమావేశాన్ని అధికారులు అబాష్పాలు చేశారు. రాష్ట్రంలోనే ఎక్కడాలేని విధంగా సర్పంచ్‌లు దిగిపోతున్నందుకు వారికి కృతజ్ఞతగా సర్పంచ్‌ల దగ్గరే డబ్బులు వసూలు చేసి ఏకంగా మటన్, చికెన్, కొర్రమీనులతో వంటలు వండించి ఓ తోటలో దావత్ ఏర్పాటు చేసి అనంతరం డీజేలతో డాన్స్‌లు కూడా రెడీ చేశారంటే ఇక చూడండి. సర్వసభ్య సమావేశం పేరుతో ప్రజాప్రతినిధులను వాళ్ళ కుంటుంబ సభ్యులను సైతం ఆహ్వానించి సమావేశం లోపలికి పిలవడంతో కనీసం కూర్చోవడానికి కుర్చీలు కూడా లేక వచ్చినవారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గతంలో ఇక్కడ పనిచేసిన అధికారి, ప్రమోషన్ పై వేరే దగ్గరికి వెళ్లి ప్రస్తుతం వేరే మండలంలో ఉండాల్సిన ఆమె గత నాయకుల అండతో ప్రస్తుతం ఇక్కడ ఇన్చార్జిగా పని చేస్తున్నారు. దీంతో ఇప్పుడు సర్పంచ్ల దగ్గర వసూలు చేసిన డబ్బులతో ఆ నాయకుల రుణంతీర్చుకునేందుకు భారీ దావత్ అధికారి సహాయంతో ఏర్పాటు చేయడం మాములు విషయం కాదు.

**చివ్వెంల మండలమా మజాకా..**

గ్రామాల్లోని సర్పంచ్‌లవి ఈ రెండు రోజుల్లో పదవీకాలం ముగుస్తుంది. వారికి దాదాపు లక్షల్లో బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి. వాటిని ఆసరాగా చేసుకున్న ఆ శాఖ మండల అధికారి, మరొక ఇద్దరు అధికారులు ఓ పక్కా ప్రణాళిక రూపొందించారు. ఫిబ్రవరి 2వ తేదీవరకు సమావేశం పెట్టుకునే గడువు ఉంది. లేదంటే అంతకుముందు కూడా పెట్టుకోవచ్చు. కానీ సరిగ్గా ఫిబ్రవరి 1వ తేదీతో సర్పంచ్‌ల పదవీకాలం ముగుస్తుందనే ప్లాన్ ప్రకారం ఆయా గ్రామాలకు సమాచారం. ఇవ్వకుంటే మీరు చేసిన అభివృద్ధి పనులు పెండింగ్ బిల్లులు నిలిపివేస్తామని బెదిరింపులకు దిగినట్లు వినికిడి. సర్వసభ్య సమావేశం పేరుతో దావతులా..... కాంగ్రెస్ పార్టీ నాయకుడు చివ్వెంల మండలంలో సర్వసభ్య సమావేశం పేరుతో ప్రతిపక్ష పార్టీ మీటింగు పెట్టుకున్నట్లు ఉంది. సర్పంచ్‌లకు సన్మానాలు చేసుకోవాలనుకుంటే పదవి ముగిసిన తర్వాత ఓ రోజు ప్రత్యేకంగా వారి కోసం కేటాయించుకోవాలి కానీ మండల సమస్యలపై పెట్టుకున్న సమావేశాలు కనీసం అధికారులను ప్రతులు చదవనీయకుండా ప్రజా ప్రతినిధులను తమ గ్రామ సమస్యలు అడగనివ్వకండా ఇలా చేయడం తగదు. దావతులు ఏర్పాటు చేసిన వారిపై చర్యలు తీసుకోకుంటే కార్యాలయాలపై ప్రభుత్వ అధికారులపై నమ్మకం కోల్పోయే అవకాశం ఉంది. దీనిపై మేము నాయకులకు ఫిర్యాదు చేస్తాం.